


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం, ఫిబ్రవరి 29, 2023 పేజీలు 10

# ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా
# మహాశివరాత్రి ఏర్పాట్లు చేయాలి



**అధికారులు సమన్వయంతో పని చేయాలి**
**రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**కలెక్టర్, ఎస్పీతో కలిసి జాతరపై సమీక్ష**




వేములవాడ, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా మహాశివరాత్రికి అన్ని ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి, జాతర సజావుగా జరిగేందుకు కృషి చేయాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం ఓపెన్ స్లాబ్ లో ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. మార్చి 7 నుంచి మార్చి 9 వరకు 3 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను మంత్రి శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని మంత్రి సూచించారు. వేములవాడ ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా స్వామి వారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా మార్చి 7 నుంచి మార్చి 9 వరకు వేములవాడకు ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, మహాలక్ష్మి పథకం నేపథ్యంలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉందందున అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని మంత్రి సూచించారు. వేములవాడలో ఆలయానికి సమీపంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలు, పొలాలను రైతుల సంపూర్ణ సహకారంతో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, వేములవాడ పట్టణానికి వచ్చే అన్ని ప్రధాన రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చివేయాలని రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని, రోడ్ల పక్కన ఉన్న బావుల కు ఫెన్సింగ్ లు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది

---

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**
**ఇంటర్ ఫస్టియర్ పరీక్షా కేంద్రం తనిఖీ**



కరీంనగర్, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): ఇంటర్ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ లోని బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గదుల్లో విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. మౌలిక వసతులు సక్రమంగా కల్పించారా.. అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలుసుకున్నారు. ఈ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 465 మంది పరీక్ష రాయాల్సి ఉండగా, మొదటి రోజు 447 మంది పరీక్షకు హాజరయ్యారని అధికారులు కలెక్టర్ కు

---



## రాజన్న గుడికి బండి సంజయ్ చేసిందేమిలేదు

**మంత్రి పొన్నం ప్రభాకర్**

వేములవాడ, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ఎంపీ బండి సంజయ్ చేసిందేమి లేదని మంత్రి పొన్నం భాకర్

---

## గల్ఫ్ బాధితులకు కేటీఆర్ పరామర్శ

**దుబాయ్ జైల్లో శిక్ష అనుభవించడం బాధాకరం**
**టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

2లో..



# ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా మహాశివరాత్రి ఏర్పాట్లు చేయాలి

మొదటిపేజీ తరువాయి..
విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. జాగారం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని దానికోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని మహాభారతం శివపురాణం మొదలగు భక్తి పర్యంతమైన కార్యక్రమాలు జరిగేలా చూడాలని, జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా ★గతంలో అందించే ప్రత్యేక పాసులను పూర్తిస్థాయిలో రద్దు చేస్తున్నామని, వాటి స్థానంలో ప్రత్యేక దర్శనానికి రూ.300 టికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు జాతర అనంతరం వేములవాడ శైవ క్షేత్రాన్ని శ్రీశైలం తరహాలో అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. వేములవాడలో సైతం బ్రేక్ దర్శనం, అభిషేకం కుంకుమ పూజలు నిర్వహించేందుకు ప్రత్యేక ఆలయం, ఆలయంలో అందించే ప్రతి సేవకు సంబంధించిన వివరాలు ఆన్ లైన్ లో పొందుపర్చడం వంటివి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. దాతల సహాయంతో అందుబాటులో ఉన్న స్థలంలో భక్తుల కోసం 500 గదులతో అతిథి గృహాలను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించాలని, దాతల కు కల్పించే సదుపాయాల అంశంలో వేములవాడ ఆలయ కమిటీ శ్రీశైలం ,తిరుపతి లో అవలంబించే విధానాలను ఇక్కడ అవలంబించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం వేములవాడలో ఉన్న అన్నదాన సత్రం, అక్కడ ఉన్న సిబ్బంది తదితర వివరాలతో నివేదిక తయారు చేయాలని, భవిష్యత్తులో భక్తుల సహాయంతో వేములవాడ లో సైతం నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు చేసి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శించుకునే భక్తులకు ప్రతిరోజు అన్నదానం చేసే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని మంత్రి అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరను కట్టుదిట్టంగా పని చేసే విజయవంతంగా నిర్వహించాలని, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడే విధంగా వేములవాడ పట్టణాన్ని సన్నద్ధం చేయాలని అన్నారు. వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ఆలయ పరిసరాల్లో అపరిశుభ్రత దుర్వాసన ఉండకుండా చర్యలు తీసుకోవాలని, జాతర సమయంలో కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. తదనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ మంత్రి, ప్రభుత్వ విప్ అందించిన సూచనలు పాటిస్తూ అధికారులు వివిధ శాఖల మధ్య ఉన్న చిన్న సమన్వయ లోపాలను పరిష్కరించుకొని పకడ్బందీగా జాతర నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆలయంలో భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా క్యూలైన్ నిర్వహించాలని, భక్తులతో సిబ్బంది ఎక్కడ దురుసుగా ప్రవర్తించవద్దని, చాలాసహనంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వేములవాడ ఆలయం ప్రధాన అర్చకులు భీమ శంకర శర్మ మాట్లాడుతూ మహాశివరాత్రి జాతర సందర్భంగానిర్వహించే కార్యక్రమాలను వివరించారు. మార్చ్ 7వ తేదీ రాత్రి ఏడు గంటల 30నిమిషాలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణఉంటుందని, మార్చి 8 తెల్లవారుజామున 12 గంటల నుంచి 2.30 గంటల వరకు పురజనులకు సర్వదర్శనం, తెల్లవారుజామున 2.30 గంటల నుంచి ఉదయం 3.30 గంటల వరకు ప్రజాప్రతినిధులు స్థానిక అధికారులకు దర్శనం, ఉదయం 3.30 నుంచి 3.40 గంటల వరకు మంగళ వాయిద్యంలో ప్రదర్శన, ఉదయం 3.40 నుంచి 4.30 గంటల వరకు సుప్రభాతం సేవ మరియు ఆలయ శుద్ధి, ఉదయం 4.30 నుంచి 6 గంటల వరకు ప్రాతకాల పూజ/అనువంశిక అర్చకుల దర్శనం ఉంటుందని తెలిపారు. మహాశివరాత్రి మార్చి 8 ఉదయం 8.30కు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల పట్టు వస్త్రాల సమర్పణ, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు శివదీక్ష స్వాముల దర్శనం, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మహాలింగార్చన (స్వామివారి కల్యాణ మండపంలో) అనువంశిక బ్రాహ్మణోత్తముల దర్శనం , రాత్రి 11.35 నిమిషాలకు లింగోద్భావ కాలం నందు శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వాక ఏకాదశరుద్రాభిషేకము నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సమావేశం అనంతరం దేవాలయ ప్రాంగణం పరిసరాలు పరిశీలించి, దైవదర్శనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డిఎస్పినాగేంద్ర చారి, ఈఓ కృష్ణా ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, జిల్లాఅధికారులు, స్థానికులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న గుడికి బండి సంజయ్ చేసిందేమిలేదు

మొదటిపేజీ తరువాయి..
అన్నారు. వేములవాడ అర్బన్ మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా నాంపల్లి లక్ష్మీనరసింహస్వామిని మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. తానూ ఒక హిందువునని, మాంసంహారం కూడా తిననిఅన్నారు. రాముని జన్మభూమి ఎక్కడ అని అనని మాటలను అన్నట్టు బండి సంజయ్చెప్పడం సరైంది కాదన్నారు. ఒక వేళ అంటే సజీవ దహనానికి సిద్ధమని అన్నారు. ఉండి రాజన్న గుడికి బండి సంజయ్ ఏమీచేయలేదని తెలిపారు. ఎంపీగా గెలిస్తే రాజీనామా చేస్తావా అని తనని అనడం సిగ్గు చేటన్నారు. మూడు వందల మంది పోలీసులతో బండి సంజయ్ యాత్ర చేస్తున్నాడని, హిందుత్వాన్ని అడ్డు పెట్టుకొని మత రాజకీయం చేస్తున్నాడని అన్నారు. రాజకీయాలలో తానెప్పుడు కూడా మత పరమైన అంశాలు మాట్లాడలేదన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

మొదటిపేజీ తరువాయి..
వివరించారు. 18 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులతోనూ కలెక్టర్ మాట్లాడారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ప్రతిభ చాటాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు వివరించారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉండవద్దని, పకడ్బందీగా పరీక్షలు సాగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ చీఫ్ సూపరిండెంట్ ఫౌజియా, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# గల్ఫ్ బాధితులకు కేటీఆర్ పరామర్శ

సిరిసిల్ల, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): 18 సంవత్సరాలుగా దుబాయ్ జైల్లో మగ్గి శిక్ష అనుభవించి విడుదలై వచ్చిన రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూరు గ్రామస్తులైన శివరాత్రి మల్లేశం, శివరాత్రి రవిలను టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ లక్షల కుటుంబాలు ఇక్కడినుండి వలస వెళ్లి గల్ఫ్ దేశాల్లోని ఎడారుల్లో పనిచేస్తున్నారని, ప్రస్తుతం తెలంగాణలో ఎన్నో అవకాశాలు ఉండగా గల్ఫ్ దేశాల బాట పట్టి, అక్కడ ఎన్నో కష్టాలను ఓర్చుకొని, భాష రాక ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. 18 సంవత్సరాలు జైలు జీవితం అనుభవించి వచ్చిన బాధితుల జీవితాలే ఉదాహరణని అని అన్నారు. సిరిసిల్ల స్థానికుల ద్వారా మొదటిసారి జైల్లో శిక్ష అనుభవిస్తున్న వారి విషయం నా దృష్టికి వచ్చినప్పుడు బీఆర్ఎస్ అధికారంలో లేకున్నా కూడా నేపాల్ దాకా వెళ్లి, బ్లడ్ మనీ కింద 15 లక్షల రూపాయలు అక్కడి బాధిత కుటుంబానికి అందజేయడం జరిగిందన్నారు. కానీ దుబాయ్ చట్టాల్లో మార్పుల వలన విడుదల కాలేకపోయారని, అదృష్టవశాత్తు ఇంకా ఏడు సంవత్సరాల శిక్షకాలం గడవకముందే అక్కడి ప్రభుత్వం వారిని విడుదల చేయడం సంతోషదాయకమని అన్నారు. గల్ఫ్ బాధితుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా మాట నిలబెట్టుకోవాలని అన్నారు. బాధితులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కేటీఆర్ అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి తెలంగాణకు వలస వచ్చి ఇక్కడ ఉపాధి అవకాశాలు చాలామంది అందిపుచ్చుకుంటున్నారని, దయచేసి తెలంగాణలోని యువకులు గల్ఫ్ బాట పట్టవద్దని సూచించారు. ఇక్కడే ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని సంతోషంగా ఉండాలని కేటీఆర్ అన్నారు.

## తండ్రిపై కత్తితో పొడిచి దాడిచేసిన కొడుకు



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి) : తాగుడుకు బానిసై భార్యని కాపురానికి తీసుకురావడం లేదని కోపంతో తండ్రిని కత్తితో పొడిచిన సంఘటన మెట్ పల్లి మున్సిపల్ పరిధిలోని అరపేట లో చోటుచేసుకొంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.అరపేట కు చెందిన రిజ్వాన్ ఖాన్ కి ఇద్దరు కుమారులు, ఏడుగురు కుమార్తెలు, రెండో కుమారుడైన అక్బర్ ఖాన్ తాగుడుకు బానిసై నిత్యం భార్యతో గొడవపడుతుండటంతో విసుగుచెందిన ఆమె పుట్టింటికి వెళ్ళిపోగా అక్బర్ ఖాన్ తల్లితండ్రుల వద్ద ఉంటూ నిత్యం తాగివచ్చి తన భార్యను కాపురానికి తీసుకురావాలని గొడవపడేవాడని ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం తాగి వచ్చి తల్లి తండ్రులతో గొడవ పడ్డాడు,చంపేస్తానంటూ గ్యాస్ సిలిండర్ పైప్ తీసేయడంతో కుటుంబీకులు భయపడి పక్క ఇంట్లోకి పారిపోయారు. ఈ విషయం తెలిసిన కూతురు తమ్ముడిని ఆపేప్రయత్నం చేయగా తన వెంటతెచ్చుకొన్న కత్తితో తల్లి తండ్రి పై దాడి చేసి తండ్రి ఛాతి కిందిభాగంలో పొడవడంతో కింద పడిపోయాడు. అక్బర్ ఖాన్ అక్కడి నుండి పారిపోయాడని తెలిపారు. గాయపడిన రిజ్వాన్ ఖాన్ ని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందించారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్ ఐ చిరంజీవి వివరాలు సే కరించారు. కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి పొందచ్చు

గంభీరావుపేట ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ) : వరిలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి పొందే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ సూచించారు. బుధవారం కొత్తపల్లి గ్రామంలోని పంట నమోదు ప్రక్రియలో భాగంగా రైతుల పంట పొలాలను పరిశీలించారు.వరిలో కాండం తొలిచే పురుగు, జింక్ లోపాన్ని,అగ్గి తెగులు ఉధృతిని, గమనించి సస్యరక్షణ చర్యల ద్వారా నివారించవచ్చు అని తెలిపారు. యాసంగి పంట కాలంలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు మెలకువలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గౌతమి, సాయి, అజయ్ మరియు రైతులు సేనా రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం నుండి ప్రారంభమయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా తొలి రోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు 95.5 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7270 మందికి గాను 6945 మంది పరీక్షలు హాజరయ్యారని, 325 మంది పరీక్షకు గైర్హాజరు అయ్యారని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న కాలేజీలలో కొత్త బస్టాండ్ వద్ద గల అల్ఫోర్స్, పాత బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి నారాయణ, తహశీల్దార్ రామ్ మోహన్ లు ఉన్నారు.

# 70 రోజుల్లోనే నాలుగు పథకాలు అమలు

**మా మంత్రి పొన్నం ప్రభాకర్ రామ భక్తుడే**
**ఇల్లందకుంట సీతారాముల దేవాలయానికి స్వయంగా ఎంతగానో సేవ చేశారు**
**దేవుళ్ళను రాజకీయాల కోసం వాడుకొకూడదు**
**ఎంపీ బండి సంజయ్ మా మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు**
**దళిత బంధు విషయంలో అపోహలు వద్దు,**
**రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు**
**బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దళిత బంధు పథకం పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు ఎందుకు అందించలేదు**
**హుజురాబాద్ నియోజకవర్గ లోనిలో ఉన్న కాంగ్రెస్ అన్ని కమిటీలు రద్దు**
**త్వరలోనే కొత్త కమిటీలు**
**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్**



హుజురాబాద్ / ప్రజా జ్యోతి : నిన్న సిఎం రేవంత్ రెడ్డి చేవెళ్ల వేదికగా మరో రెండు పథకాలు ప్రారంభమవడం సంతోషం. 500 గ్యాస్ ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు ప్రారంభించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హుజూరాబాద్ ప్రజల పక్షాన ధన్యవాదాలు. మాటిస్తే ఇస్తే మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ,అధికారం లోకి వచ్చిన 70 రోజుల్లోనే 4 పథకాలు అమలు చేశామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితేల ప్రణవ్ అన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటిలను అమలు చేసే భాధ్యత మాది. ఇందిరమ్మ కమిటీలను త్వరలోనే ప్రకటిస్తాము,నేరుగా లబ్ధిదారులకు అందజేసే భాధ్యత కమిటీ చూసుకుంటుంది. దళిత బంధు విషయంపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారు.ఆనాడు ఉప ఎన్నిక సమయంలో ఓట్ల కోసమే దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారు. పథకం ప్రకటించిన తరువాత రెండో విడుత ఇవ్వడంలో ఎందుకు జాప్యత చేశారు.పూర్తి స్థాయిలో వాటిని ఇవ్వకుండా దళితులను మోసం చేశారు.గత రెండేళ్లలో దళితులకు రెండో విడుత ఏందుకు ఇవ్వలేదు.ఇవ్వడానికి ఎవరు అడ్డుకున్నారు.ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో రెండవ విడత ఇవ్వడానికి ఏం అడ్డువచ్చింది. దళిత బంధు లబ్ధిదారులు ధైర్యంగా ఉండండి.మీ అకౌంట్ లో వేసిన డబ్బులు పోవు,డబ్బులు వాపస్ తీసుకోవడం జరగదు,ప్రభుత్వం మారిన కూడా డబ్బులు తీసుకొము. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం కరెక్ట్ కాదు.భవిష్యత్ లో ఇలాంటి రాజకీయాలకు దూరంగా ఉంటే మంచిది. గత రెండేళ్లుగా నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్ శాఖ పట్ల మీరు ఏం చేశారు. నియోజకవర్గ పరిధిలోఉన్న డిబియెం 15 లో ఏలాంటి పనులు చేయలేదు.కల్వల ప్రాజెక్ట్ కొట్టుకపోయినప్పుడు అసెంబ్లీ సాక్షిగా తెలిపారు.దానిపట్ల మీకు చిత్తశుద్ధి లేదు. దాని మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయలేదు. భూ దందాల విషయంలో,ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం చేసే వారిని ఉరుకునే ప్రసక్తేలేదు.భూ బకాసురాలను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. హుజురాబాద్ లో భూ దందాల విషయంలో ఇప్పడికే ఫిర్యాదు చేశాము. ఎన్నికలు సమీపిస్తున్నప్పుడే ఇక్కడున్న ఎంపీ కి దేవుళ్ళు గుర్తుకు వస్తారు.దేవుళ్ళను రాజకీయాల్లోకి లాగకండి. రాష్ట్ర మంత్రి పొన్నం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను బేశరుతుగా వాపస్ తీసుకోవాలి,క్షమాపణ చెప్పాలి.వ్యక్తిగత రాజకీయాలు మంచిది కాదు.రాజకీయాల్లో హుందాగా ఉండాలి. హుజురాబాద్ ప్రజలకు ఎంపీగా ఏం నిధులు తీసుకువచ్చారో తెలిపాలి.ఎంపీ పరిధిలో ఉన్న పనులు కూడా పూర్తి చేయలేదు. రైల్వే అధికారులతో మాట్లాడి కమాలపూర్ ఉప్పల్ రైల్వే వంతెన ఎందుకు పూర్తి చేయలేదు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేస్తాం. హుజూరాబాద్ నియోజకవర్గంలో గతంలో ఉన్న కాంగ్రెస్ కమిటీ లు అన్నీ రద్దు.త్వరలో కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తాము.మీడియా సమావేశంలో పి.సి.సి.మెంబర్ పత్తి కృష్ణా రెడ్డి సొల్లు బాబు ఎర్ర రమేష్ గూడపు సారంగపాణి కోలిపాక శంకర్ పూదరి రేణుక చరణ్ పటేల్ రామ రావు కొల్లూరి కిరణ్ సాహెబ్ హుసేన్ విల్సన్ రాంచందర్ బండ సదానందం యూత్ కాంగ్రెస్ తిప్పరపు సంపత్ సుంకరి రమేష్ సజ్జూ విష్ణు దాసు గోపాల్ రావు పొన్నగంటి మల్లన్న కసుబోజుల వెంకన్న సతీష్ రెడ్డి రవి సలీం తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ లో అరుదైన అవార్డు దక్కించుకున్న సెయింట్ మేరీస్ స్కూల్ విద్యార్థులు



సుల్తానాబాద్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి) డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు అందజేస్తున్న అరుదైన ఇన్స్పైర్ అవార్డ్స్ - ఏంఏఎన్ఏ కే అవార్డు సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అందజేశారు. ఇట్టి అవార్డు 7వ తరగతికి చెందిన గౌరవ్ మాలిక్ ,10వ తరగతికి చెందిన కనుకుల తేజస్విని లకు అందజేశారు. వారికి సర్టిఫికెట్ తోపాటు 10వేల రూపాయల నగదు బహుమతి అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఫాదర్ తుమ్మ జోసెఫ్ అశోక్ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలోనే సెయింట్ మెరీస్ పాఠశాల విద్యార్థులు ఇట్టి అవార్డు దక్కించుకోవడం చాలా ఆనందాన్ని ఇస్తుందన్నారు. వీరు డిస్ట్రిక్ట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ కు అర్హత సాదించారన్నారు.అనంతరం అవార్డు అందుకున్న విద్యార్థులను ఫాదర్ అశోక్ తోపాటు అసిస్టెంట్ ఫాదర్ వినయ్, ఉపాధ్యాయులు సంపత్, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

## 10వ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్**





జ్యోతి నగర్, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -28: పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, ప్రత్యేక అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్ రామగుండంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ గురుకుల స్కూళ్లను పర్యటించి పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సన్నద్ధతను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధమైనందుకు వారికి కల్పిస్తున్న వసతులు, విద్యార్థుల చదువు తదితర అంశాలను ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మద్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలలో వంద శాతం రిజల్ట్స్ వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సాధించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని ప్రధాన ఉపాధ్యాయులకు, సంబంధిత ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, ఎలాంటి ఒత్తిడికి గురి కావద్దని, ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వంటగది, స్టాక్ రూమ్, ఆహార పదార్థాలను తనిఖీ చేసి, విద్యార్థులకు రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు, వార్డెన్ లకు సూచించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు, వార్డెన్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది, ఉర్దూ గ్రేడ్ టు ఆఫీసర్/ సూపరింటెండెంట్ ఫర్హానాజ్, సయ్యద్ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుఘన సన్మానం

**పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి) : చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం మెట్ పల్లికి ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన సందర్భంలో జువ్వాడి భవన్లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో చిరు సన్మానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మెట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్లూరి మహేందర్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ అంజిరెడ్డి, కౌన్సిలర్ మరి సహదేవ్, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, మార్గం గంగాధర్, పిప్పెర రాజేష్, మెట్ ప ల్లి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జెట్టి లక్ష్మణ్, కొమ్ముల సంతోష్ రెడ్డి, పొట్ట ప్రేమ్, ఆడెపు రమణ, బొడ్ల ఆనంద్, షకీల్, జాజాల రాజ గోపాల్, ప్రదీప్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**అల్లిపూర్ లో 5 లక్షల సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు**



సుల్తానాబాద్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి) గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అల్లిపూర్ గ్రామంలో మట్టి రోడ్డు అనేది లేకుండా అన్ని సిసి రోడ్లను సిసి డ్రైనేజీలను చేసి చూపెడతానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు బుధవారం మండలంలోని అల్లీపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఐదు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేయనున్న సిసి రోడ్డుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ తాను గడపగడపకు వచ్చినప్పుడు ప్రజలందరి సమస్యలు విన్నానని ఐదు సంవత్సరాల కాలంలో అన్ని సమస్యలను పరిష్కారం చేస్తాను అన్నారు ఈ సందర్భంగా మంచినీటి వసతి కల్పించాలని ఇబ్బంది అవుతుందని మహిళలు ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకురాగా మంచినీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టుతానని హామీ ఇచ్చారు అన్ని అభివృద్ధి పనులు చేశాకే తిరిగి మిమ్మల్ని ఓట్లు అడుగుతానని ఎమ్మెల్యే విజయ రమణారావు మహిళలలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యులు మినుపాల స్వరూప ప్రకాష్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్ గ్రామ ప్రత్యేక అధికారి సతీష్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు కాంట్రాక్టర్ కిరణ్ గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్ యూత్ అధ్యక్షులు రాకేష్ రాజిరెడ్డి తో పాటు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రసవత్తరంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక







**- బహిరంగంగానే ఓటింగ్ ఒక్క వోటుతో గెలుపు విజయ ఢంకేతం మ్రోగించిన 36 వార్డు కౌన్సిలర్ అడువాల జ్యోతిలక్ష్మణ్**

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఓటు వేసిన నెగ్గని బీఆర్ఎస్ అభ్యర్థి**

**వెనుదిరిగిన ఎమ్మెల్యే, విప్ ధిక్కరించిన బీఆర్ఎస్ కౌన్సిల్ సభ్యులు**

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి): జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. మున్సిపల్ చైర్ పర్సన్ కుర్చీ కాలి కావడంతో ఎన్నిక నిర్వహించవలసిన అవసరం ఏర్పడింది. బుధవారం నిర్వహించిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థి 36 వార్డు కౌన్సిలర్ అడువాల జ్యోతికి కాంగ్రెస్ బీఆర్ఎస్ బీజేపీ ఇండిపెండెంట్ ఎంఐఎం పార్టీలకు చెందిన సభ్యులు 24 వోట్లు వేయగా ఒక్క ఓటుతో విజయం సాధించారు. ప్రత్యర్థి అభ్యర్థి సమిండ్ల వాణికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఒక్క ఓటుతో కలుపుకోని 23 ఓట్లు వచ్చిన ఓటమి తప్పలేదు. ఒక్క వోటు జ్యోతికి ఎక్కువ రావడంతో ఎలక్షన్ అధికారి జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి గెలుపును ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జ్యోతి మాట్లాడుతూ నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు కట్టబెట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని అంకిత భావంతో పని చేస్తూ అందరిని కలుపుకొని పోతూ పట్టణ అభివృద్ధికి పాటుపడుతనని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్వగృహానికి వెల్లి కాంగ్రెస్ నేతలతో ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు**



సుల్తానాబాద్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపల్ నూతన చైర్ పర్సన్ గా నియామకం అయిన గాజుల లక్ష్మి రాజమల్లు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు గాజుల లక్ష్మీ రాజమల్లుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణాన్ని గత పాలకులు సవతి తల్లి ప్రేమ చూపడంతో అభివృద్ధికి నోచుకోలేదని మాజీ దివంగత ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందన్నారు సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు సిసి రోడ్లు నిర్మాణం చేసి అభివృద్ధి చేస్తామని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు మున్సిపాలిటీ అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యురాలు మినుపాల స్వరూప ప్రకాష్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్ నాయక్ దామోదర్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నేతలు అమీ రిశెట్టి రాజలింగం కుమార్ కిషోర్ ప న్నల రామన్న అమిరిశెట్టి తిరుపతి ముస్త్యాల రవీందర్ ఆరేపల్లి కిరణ్ బిరుదు కృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత కౌన్సిలర్లు దున్నపోతుల రాజయ్య చింతల సునీత నిషాద్ ఖా తూన్ ఉట్ల వరప్రదీప్ సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు ఏకగ్రీవ ఎన్నిక

**ప్రమాణ స్వీకారం చేయించిన ఆర్డిఓ మధుమోహన్**

సుల్తానాబాద్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా రెండవ వార్డు కౌన్సిలర్ గాజుల లక్ష్మి రాజమల్లు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ మధుమోహన్ ఆధ్వర్యంలో ఫోరం ఉండడంతో ఎన్నిక నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించారు కౌన్సిల్ సమావేశ మందిరంలో గాజుల లక్ష్మిని మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏడవ వార్డు కౌన్సిలర్ కూకట్ల గోపి ప్రతిపాదించగా 13వ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ ప్రతిపాదించడంతో చైర్మన్ పదవికి ఎవరు ఆసక్తి చూపకపోవడంతో గాజుల లక్ష్మీ రాజమల్లును మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రిటర్నింగ్ అధికారి పెద్దపల్లి ఆర్డీవో మధుమోహన్ ప్రకటించారు చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లును ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం కౌన్సిలర్లు గాజుల లక్ష్మీ రాజమల్లుకు శుభాకాంక్షలు తెలిపారు కౌన్సిలర్లు ముత్యం సునీత పారుపల్లి జ్ఞానేశ్వరి గైరాజరయ్యారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ తో పాటు మేనేజర్ హలీముద్దీన్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కౌన్సిలర్లు చింతల సునీత ఖాతూన్ రఫిక్ గొట్టం లక్ష్మి అనుమల



అరుణ పసిడ్ల మమత దున్నపోతుల రాజయ్య ఉట్ల వరప్రదీప్ గుర్రాల శ్రీనివాస్ రేవల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ మరింత చేరువలో కాంగ్రెస్ ప్రభుత్వం

**సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఎన్ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి) : సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు మరింత చేరువవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ ఎన్ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు అభయా హస్తం 6 గ్యారంటీల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా నాలుగో గ్యారెంటీ అయినా గృహ లక్ష్మీ మహాలక్ష్మి పథకాలను రాష్ట్ర సచివాలయం వేదికగా అములుకు శ్రీకారం చుట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల మన్నలను పొందుతున్నారన్నారు. అంతే కాకుండా గతంలో కాంగ్రె స్ పార్టీ పక్షాన మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత కీ.శే వైయస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదల అభ్యున్నతికి పాటుపడి కాంగ్రెస్ పార్టీని ఏక బాటలో నడిపించిన మహనీయుడని, మాట తప్పని మడమ తిప్పని మహా నాయకుడని ఆయన ఈ సందర్భంగా అభివర్ణించారు. అంతేకాకుండా నేడు అదే తరహాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చేయడం రాష్ట్ర ప్రజల్లో గుండెల్లో కొలువై ఉంటారని ఆయన పేర్కొన్నారు. నిరుపేదలకై పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా అన్ని విధాలుగా ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ తోడు ఉంటుందని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

కథలాపూర్, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి): పదో తరగతి విద్యార్థులకు బుధవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. అంబారీపేట గ్రామంలో టెన్త్ విద్యార్థులందరికీ ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేస్తూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో అంబారి పేట మాజీ సర్పంచ్, గోపి శ్రీను, పాఠశాల అధ్యాపక బృందం, కాంగ్రెస్ నాయకులు జవాజి రవి, ఆది రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 28: పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమీపంలోని కల్వల క్యాంప్ లోని అలువేలు మంగ పద్మావతి సమేత శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి ఆధ్యాయనోత్సవ బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా బుధవారం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావుకి ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు, టిఎన్జివో వారు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి స్వామీ వారి ప్రతిమను బహూకరించారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి భక్తులు, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు మతదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ మండల్ ఎంపీపీ గా మంగలారపు మహేష్



జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): జగిత్యాల రూరల్ మండల్ ఎంపీపీ గా బీఆర్ఎస్ పార్టీకి చెందిన నర్సింగాపూర్ ఎంపీటీసీ మంగలారపు మహేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి మదన్ మోహన్ ప్రకటించారు. కరోన కాలంలో ఎంపీపీ మరణించడంతో అప్పటి నుండి ఇంచార్జ్ పాలనలో కొనసాగిన సంగతీ సెలిసిందే. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎట్టకేలకు బీసీ నేతకు ఎంపీపీ పదవి వరించింది.

## వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దంపతులు



గన్నేరువరం ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : మాన కొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండల తహసీల్దార్ జోగినపల్లి అనుపమ శ్రీనివాస్ రావు కుమార్తె వివాహ వేడుకకు బుధవారం మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ ను సన్మానించిన ఐక్యూ మైండ్స్ సీఈవో ఎండి యాసీన్



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి) : అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ గా నియమితులైన టి.వినయ్ కుమార్ ను ఐ క్యు మైండ్స్ సీఈవో ఎండీ యాసీన్ హైదరాబాద్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా యువచైతన్య ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు,ఐక్యూ మైండ్స్ సంస్థల సీఈఓ యాసిన్ మాట్లాడుతూ జనాభాలో ఆధిక భాగంలో ఉన్న బీసీలకు ఆర్థికంగా,సామాజికంగా విద్య,ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి అధికారంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, బడ్జెట్ లో కానీ,సంక్షేమ పథకాలలో కానీ,ఉపాధి అవకాశాల గురించి ప్రత్యేకంగా దృష్టి సారించే విధంగా మీరు కృషి చేయాలని టి. వినయ్ ను ఈ సందర్భంగా కోరినట్లు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కు పాలాభిషేకాలు



వెల్గటూర్, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మరో రెండు గ్యారంటీల అమలుకు శ్రీకారాం చుట్టి 500 గ్యాసు సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ గ్యారంటీలను మంగళవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమారుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురళిగౌడ్, బొప్ప తిరుపతి, ఎంపీటీసీ అనుముల మంజుల, సందీప్, గంధ్ర శ్రీకాంత్ రావ్, పుధరీ రమేష్, గోళ్ళ తిరుపతి, బందెల ఉదెయ్ గౌడ్, గుమ్ముల వెంకటేష్, దుంపట్ సత్యం, గుర్రాల శ్రవణ్ రెడ్డి, బైరంరెడ్డి వేలుపుల రవి, నల్ల తిరుపతి బిదారి భూమయ్య, మెరుగు నరేష్, హరీష్ రెడ్డి, నరేష్, వేనెంక శ్రీనివాస్, వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు

కథలాపూర్, ఫిబ్రవరి 28(ప్రజాజ్యోతి): ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రిన్సిపాల్ నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదివాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో పాటశాల అధ్యాపకులు శైలజ, ప్రసన్న, శారద, మల్లేశం, బాలేశం, రాజేందర్, పుర్ణచందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**10వ తరగతి పరీక్షల్లో అత్యున్నత ఫలితాలు సాధించాలి**
**విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం అలవర్చాలి**
**సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ కేజీబీవీ తనిఖీ చేసిన కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి –28: విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవర్చేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. కేజీబివి పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. 10వ తరగతి పరీక్షల సన్నదతపై విద్యార్థులతో చర్చించారు. విద్యార్థుల జీవిత ఆశయాలు, కుటుంబ నేపథ్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్లను కలెక్టర్ పరిశీలించారు. సైయిన్స్ ఫెయిర్ లో విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను తిలకించి ఒక్కో ప్రదర్శన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకుంటూ కలెక్టర్ వారి అవగాహనను పరిశీలించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ తరగతి గదులు విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతాయని, విద్యార్థి దశ నుంచి ప్రతి అంశంపై మంచి అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పకడ్బందీగా సన్నద్ధం కావాలని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ మంచి ఫలితాలను సాధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయత అలవర్చేలా తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధన చేయాలని, విద్యార్థులు ప్రతి విషయంపై ప్రశ్నలు లేవనెత్తి, రోజుకో కొత్త అంశాన్ని నేర్చుకోవడానికి ప్రయత్నించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని వారికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి ఎం. స్వరూప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంకటాలు తొలగించే సంకష్టహర చతుర్థి

**అందంగా అలంకరించిన శ్రీ మహాగణపతి దేవాలయం**



మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : ప్రతి మనిషి తన ధైర్యం జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని బుధవారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతి పాత్రలవుతారు అని శాస్త్రాల్లో చెప్పబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాటు చేశారు.

## అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సిబ్బంది



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి) : కోరుట్ల పట్టణంలోని కేశవ హాస్పిటల్ లో బుధవారం చికిత్స పొందుతున్న కవిత అనే మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ – ఉదయ్ కుమార్ కు సమాచారం ఇవ్వగా మెట్ పల్లి పట్టణంలోని గాజులపేట యువసేన సభ్యుడు, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సిబ్బంది, శాశ్వత రక్తదాత యటకర్ల ప్రశాంత్ కు సమాచారం తెలుపగా ప్రశాంత్ బ్యాంక్ లో విధులు నిర్వహిస్తూ బ్యాంక్ అధికారి పర్మిషన్ తీసుకొని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి ప్లేట్లెట్స్ ఇయ్యడం జరిగింది. అత్యవసర సమయం ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది ప్రశాంత్. ఏ సమయంలో అయిన, ఎక్కడైనా రక్తం, ప్లేట్లెట్స్ అవసరం అని ఫోన్ చెయ్యగానే వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం, ప్లేట్లెట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసి మహిళను ఆదుకున్న ప్రశాంత్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు, బ్యాంక్ సిబ్బంది, పేషెంట్ బంధువులు, స్నేహితులు ఈ సందర్భంగా అభినందించారు.

## అసెంబ్లీ ఆవరణలో శ్రీపాదరావు విగ్రహం ఏర్పాటు చేయాలి

**యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్.**



ఇల్లంతకుంట ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు మార్చి 2నాడు జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడానికి ఉత్తర్వులు జారీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారల శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు కి మంత్రివర్గానికి మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీపాదరావు మారుమూల పల్లెలో పుట్టిన నేత కారోబార్ స్థాయి నుంచి మూడు పర్యాయాలు మంథని నియోజకవర్గంనికి సేవలు అంధిచి రాష్ట్ర శాసనసభాపతి ఎదిగిన దుద్దిల్ల శ్రీపాద రావు విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని అన్నారు.



## వాణీనికేతన్ హైస్కూల్ లో సైన్స్ దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి)జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు మండలకేంద్రంలోని వాణీనికేతన్ హైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబీట్లను ప్రదర్శించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు ప్రఖ్యాత బౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర వెంకట రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ సిద్దాంతాన్ని కనుగొన్నాడని తెలిపారు. అందువల్లనే ప్రతి సంవత్సరం ఇదే రోజును సైన్స్ దినంగా జరురుకుంటున్నామన్నారు.ప్రతివ్యక్తి జీవితం సైన్స్ తో ముడిపడి ఉందని, విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. సైన్స్ చదవిన విద్యార్థుల భవిష్యత్తు బాగుంటందని పేర్కొన్నారు. ఉత్తమ ఎగ్జిబీట్లకు బహుమతులు అందించారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నాగులమ్మ దేవాలయానికి రూ. 20 వేలు విరాళం

మంథని, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) మహిమాన్వితం గల మంథని బోయిన్ పేట్ నాగులమ్మ దేవాలయానికి కీ,,శే,, చంద్రుపట్ల సీతారాం రెడ్డి మనుమడు కరిష్మా అమిత్ రూ.20 వేల విరాళాన్ని అందజేశారు.విరాళాన్ని అందించిన దాతలకు దేవాలయ కమిటీ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు/ డైరెక్టర్ పోతన వేణి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్ ప్రభుత్వ హైస్కూల్ లో ఘనంగా సైన్స్, టైలర్స్ డే



వేములవాడ, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ ప్రభుత్వ హైస్కూల్లో బుధవారం జాతీయ సైన్స్, టైలర్స్ డే వేడుకలను బుధవారం ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు సైన్స్ సంబంధిత ప్రాజెక్టులు చేసి ప్రదర్శించారు. సుంకపాక వినయ్ అనే పదవతరగతి విద్యార్థి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ చిత్ర పటాన్ని తనదైన శైలిలో ఆర్ట్ వేసి ఆకట్టుకున్నాడు. ఈ మేళా ద్వారా విద్యార్థుల్లో దాగివున్న వివిధ కళారూపాలు వెలుగులోకి వచ్చాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని హెచ్ఎం బొలగం శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు సమ్మక్క, సారలమ్మ స్కిట్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయినిలు శోభారాణి, జ్యోత్స్, రాణి ఉపాధ్యాయ బృందం, సిఆర్పి తిరుపతి, ఆర్ట్, క్రాఫ్ట్ ఇన్స్టక్టర్ స్వర్ణ లత, శమంతకమణి పాల్గొన్నారు.

## నవ జ్యోతి పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే




కోరుట్ల ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి: పట్టణంలోని నవ జ్యోతి పాఠశాలలో నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నవ జ్యోతి పాఠశాలలో నేషనల్ డే భాగంగా ఇగ్నైట్ ఇన్నోవేషన్ ఫెస్టిను నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు తమ ఆలోచనలతో నిర్మించిన ప్రాజెక్ట్స్ ను ప్రదర్శించారు .ఈ ప్రాజెక్టును కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ మరియు మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య సందర్శించి విద్యార్థులను అభినందించారు మరియు ఇతర పాఠశాలల నుండి వెటర్నరీ కాలేజ్ నుండి విద్యార్థులు ఈ ప్రాజెక్టును సందర్శించారు. వారు నిర్మించిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుజాత సుకుమారన్, కరస్పాండెంట్, అధ్యాపకు బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంథని ఐసిడిఎస్ సిడిపిఓ సరెండర్

**ఎట్టకేలకు కదిలిన అవినీతి అనకొండ**

**రాష్ట్ర డైరెక్టర్ కు సరెండర్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ**





మంథని, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి): 8 ఏళ్లుగా మంతిని వైసీడీఎస్ సిడిపిఓగా తీష్ట వేసిన పద్మశ్రీ అనేక అవినీతి, అక్రమాల ఆరోపణలు ఎదుర్కొని విచారణ అనంతరం డి డబ్ల్యు ఓ ఆర్ జె డి నివేదికల ఆధారంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కు సరెండర్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మేల్ ఖాన్ ఆదేశాలు జారీ చేశారు.8 ఏళ్లుగా మంథని అంగన్ వాడీ సి.డి.పి. ఓ గా పద్మ శ్రీ ఏకచత్రాధిపత్యానికి తరపడింది. తదుపరి క్రమశిక్షణ చర్యల జారీకి రంగం సిద్దమైంది. మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టును భ్రష్టు పట్టించిన సిడిపిఓ పద్మశ్రీ సీటు దిగక తప్పని పరిస్థితి ఏర్పడింది. గత ఎనిమిది సంవత్సరాలుగా మంథని ప్రాంత రాజకీయాలను ఆసరాగా చేసుకొని ప్రాజెక్టు పరిధిలో పలు అవినీతి,అక్రమాలకు తెర లేపి,కింది స్థాయి ఉద్యోగులను, అంగన్ వాడీ సూపర్ వైజర్లను, టీచర్లను,ఆయాలను ఇబ్బందులకు గురి చేసినట్టు పలు ఆరోపణలు ఎదుర్కొన్నది. పలుమార్లు పలువురు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పలు మార్లు ఫిర్యాదులు చేసినా ఇంతకాలం స్థానిక నేతల, గత ప్రభుత్వం లోని పెద్దపెల్లి జిల్లాకు చెందిన ఓ మంత్రి అండదండలతో కొందరి అధికారుల అండతో అన్నింటినీ మేనేజ్ చేస్తూ నియంతృత్వ పోకడలతో అధికారాన్ని చెలాయించారు మంథని అంగన్ వాడీ ప్రాజెక్టు సిడిపిఓ.తన కింది సిబ్బందికి ఆదర్శవంతంగా ఉండవలసిన అధికారి అక్రమాలకు పాల్పడుతూ వేధించడంతో ఇంతకాలం సహనం వహించిన అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు పై లేచి ప్రశ్నించడం మొదలుపెట్టారు ఈ క్రమంలోనే సిడిపిఓ అక్రమాలపై వేధింపులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో సిడిపిఓ గుట్టు రట్టయింది.తాను పనిచేయనిచోట తనపై ఫిర్యాదులు చేసిన వారు కూడా ఉండకూడదనే ఆక్రోషంతో సిడిపిఓ పద్మశ్రీ వారిని కూడా సస్పెండ్ చేయించేందుకు లేదా బదిలీ చేయించేందుకు తన సర్వశక్తులు వడ్డీ ప్రయత్నించారు తన ప్రయత్నాలు ఫలించికపోవడంతో రాష్ట్ర డైరెక్టర్కు సరెండర్ కాక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇంతకాలం తర్వాత సరెండర్ చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# సంకటాలు తొలగించే సంకష్ట హర చతుర్ధి

**అందంగా అలంకరించిన శ్రీ మహాగణపతి దేవాలయం**



మంథని, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) ప్రతి మనిషి తన ధైర్యం జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేస్తే అన్ని సంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని బుధవారం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటున్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణత దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో చెప్పబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాటు చేశారు.

# భూకబ్జాలకి పాల్పడిన వ్యక్తి రిమాండ్



సిరిసిల్ల, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): భూకబ్జాలకి పాల్పడిన తంగళ్ళపల్లికి చేయిందిన పెద్దూరు తిరుపతి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి, రిమాండ్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. బుధవారం ఎస్పీ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలానికి చెందిన గజభింకర రాధాబాయి 1996 సంవత్సరంలో భూమి కొని రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఇటీవల తOగళ్లపల్లికి చెందిన పెద్దూరు తిరుపతి రాధాబాయికి చెందిన 20 గుంటలు భూమిని బెదిరించి ఆక్రమించుకున్నాడు. రాధా భాయ్ ఇచ్చిన పిర్యాదూ మేరకు పెద్దూరు తిరుపతిపై తంగళ్ళపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లా పరిధిలో భూ కబ్జాలకి సంబంధించిన, నకిలీ భూపత్రాలు సృష్టించి బేధరింపులకు పాల్పడిన వారి వివరాలు, నెరప్రవృతి గురించి నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అమాయక ప్రజలను బెదిరిస్తూ, బయభ్రాంతులకు గురి చేస్తూ కబ్జాలకు పాల్పడిన వారిపై ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# ఘనంగా విజ్ఞాన్ హైస్కూల్లో సైన్స్ డే దినోత్సవం

**విజ్ఞాన ప్రదర్శనను ప్రదర్శించిన విద్యార్థులు**




గన్నేరువరం ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :గన్నేరువరం మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో బుధవారం ఘనంగా సైన్స్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వివిధ రకాల విజ్ఞాన ప్రదర్శన ప్రదర్శించారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో 35 మంది విద్యార్థిని విద్యార్థులు వారి వారి ప్రతిభను కనబరిచారు.ఈ సందర్భంగా సివి రామన్ ప్రత్యేకతలను తెలియజేశారు. సైన్స్ డే గొప్పతనము, సైన్స్ యొక్క ఆధారంగా ఇలా పనిచేస్తుంది అనే విషయాన్ని తెలియజేశారు.ఇందులో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూర వెంకటేశ్వర్, ప్రిన్సిపాల్ భాను చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయ బృందం లత, మమత ,సంతోష్ కుమార్,నాందేవ్, మమత, శిరీష, శ్వేత, వర్షిత, లాస్య,లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

వేములవాడ, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాలలో బుధవారం సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఎగ్జిబిషన్ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది విద్యార్థులు వర్కింగ్ మోడల్స్ ని తయారు చేశారు. సోలార్ సిస్టంలో సూర్యుని చుట్టూ రెండు ప్లానెట్స్ వీనస్, యురేనస్ క్లాక్ సిస్టం లో తిరిగే విధానం, ప్లానెట్స్ యాంటీ క్లాక్ వైస్ డైరెక్షన్లో తిరుగుతాయనే అంశంపై విద్యార్థులు వర్కింగ్ మోడల్గా చూపించారు. న్యూటన్ యొక్క మూడు సూత్రాలు తయారుచేసి చూపించారు. హిమాలయాలు, అంటార్కిటికా ఖండము, ఎకో ఫారెస్ట్ సిస్టం, వాటర్ సైకిల్, డ్రిప్ ఇరిగేషన్, పల్లెటూరు, పట్టణం తేడాలు కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శించారు. బ్లడ్ గ్రూపింగ్, గుండె, రక్త ప్రసరణను తయారు చేశారు. పార్లమెంట్ భవనంలోని రెండు సభలు రూపొందించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ లో ఎస్టిఓ అజరు హుస్సేన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజారత్నం, పీడి హమీద్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జయంతి శర్మ, బాలరాజు పాల్గొని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుహాసిని, ఉపాధ్యాయులు సుజాతుల్లా, సుస్మిత, రిజ్వానా బేగం, శివకుమార్, నుజ్జత్ సుల్తానా, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



కొడిమ్యాల,ఫిబ్రవరి 28,(ప్రజాజ్యోతి):జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు మండలంలోని విజ్ డమ్,విద్యాభారతి హైస్కూల్లో బుధవారం ఘనంగా జరిగాయి.పాఠశాల విద్యార్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో తయారు చేసిన ప్రాజెక్టులు,విజ్ఞాన పరమైన సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా సైన్స్ డే వేడుకలు

సిరిసిల్ల, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణ పరిధి లోని రగుడు వద్ద ఏర్పాటైన రంగినేని సుజాత మోహన్ రావు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టులో బుధవారం సైన్స్ డే వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఇందులో విద్యార్థులు 20 ప్రయోగాలను ప్రదర్శించి, ఎంతగానో ఆకట్టుకున్నారు. దీనికి ముఖ్యఅతిథిగా సిరిసిల్ల డిఇఓ రమేష్ విద్యార్థులను సైన్స్ ఫెయిర్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోవ్ శ్రీ రామరాజు జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు రంగనేని ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు, వెంకట్రావు, ప్రిన్సిపల్ గాజుల ప్రతాప్, హెడ్ మాస్టర్ అంకుష్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి కౌన్సిలర్ అన్నారం ఉమ రాణి

**సాదరంగా ఆహ్వానించిన మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది**



వేములవాడ, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్ట ణంలోని 24 వార్డు కౌన్సిలర్ అన్నారం ఉమ రాణి–శ్రీనివాస్ సుమారు 50 మందితో బుధవారం బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ దర్బంగా కౌన్సిలర్ అన్నారం ఉమ రాణి–శ్రీనివాస్ కు పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్ లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కౌన్సిలర్ అన్నారం ఉమారాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందన్నారు. రానున్న ర్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## ఆశ్రమాన్ని సందర్శించిన హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్



వీణవంక (ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28) : వీణవంక మండల పరిధిలోని ఎలాబాక గ్రామంలో ఆశ్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితెల ప్రణవ్ సందర్శించి ప్రత్యేక పూజలు చేసినారు ఆలయ అర్చకుల వేద పండితులు ఘన స్వాగతం పలికారు.మంత్రోత్సవాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.వొడితల ప్రణవ్ ను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్, వీణవంక మండల మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డీ, చదువు జైపాల్ రెడ్డీ, తోకల సంపత్ రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, మేకలఎల్లారెడ్డి, సందీప్ సురేందర్ రెడ్డి ,నల్ల కొండల్ రెడ్డి, జడల శ్రీకాంత్ గట్టయ్య ,కిరణ్,చింతల తిరుపతిరెడ్డి, , గొట్టే రాజయ్య, ఎండి ఎజాజ్ పాషా , సజ్జు మాడ రాజీ రెడ్డీ మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మోసాలకు పాల్పడుతున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్ అరెస్ట్

**వేములవాడ పట్టణ సీఐ కరుణాకర్**

వేములవాడ, ఫిబ్రవరి 28, (విజన్ ఆంధ్ర): మోసాలకు పాల్పడుతున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్ పెగ్గెర్ల చంద్రశేఖర్ ను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు వేములవాడ పట్టణ సీఐ కరుణాకర్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ బోయినపల్లి గ్రామానికి చెందిన పెగ్గెర్ల చంద్రశేకర్ ఎలాంటి అనుమతి లేకుండా వేములవాడ పరిధిలోని కొనాయిపల్లి గ్రామంలో ఆఫీస్ పెట్టుకొని ఉపాధి, ఉద్యోగాల నిమిత్తం గల్ఫ్ దేశాలకు పంపుతానని అమాయక ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని, మోసాలకు పాల్పడుతున్నారన్నారు. కోనరావుపేట మండల కొండాపూర్ గ్రామానికి చెందిన మల్యాల దుగ్గయ్య అనే వ్యక్తిని ఉపాధి నిమిత్తం ఉక్రెయిన్ దేశానికి పంపిస్తానని 2,75,000 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పి, రెండు సంవత్సరాల నుండి ఉక్రెయిన్




దేశానికి పంపకుండా కాలయాపన చేశాడన్నారు. దీనిపై దుగ్గయ్య పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా, నిందితుడు చంద్ర శేఖర్ పై చీటింగ్, ఇమ్మిగ్రేషన్ యాక్ట్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో చంద్ర శేఖర్ ని జగత్యాల బస్టాండ్ వద్ద పట్టుకొని, రిమాండ్ కు తరలించడంజరిగిందని సిఐ కరుణాకర్ తెలిపారు. నకిలీ గల్ఫ్ ఏజెంట్ల మోసాలను అరికట్టేందుకు, కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, గ్రామీణ ప్రాంతాల నుండి గల్ఫ్ కు ఉపాధి నిమిత్తం వెళ్ళేవారు ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఏజెంట్లను సంప్రదించి, ఉపాధిఅవకాశాలను పొందాలని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితులు, నకిలీ గల్ఫ్ ఏజెంట్ల సమాచారం ఉన్న వారుస్పెషల్ బ్రాంచ్ సిఐ 8712656411 అనే నెంబర్ ద్వారా సంప్రదించి పూర్తి వివరాలు తెలియజేయాలని సూచించారు. అంతే కాకుండా ఉపాధి,ఉద్యోగాల కోసంవిదేశాలకు వెళ్ళేవారు జిల్లాలోని ఏజెంట్లను సంప్రదించే ముందు వారికి సంబం ధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ ఏజెంట లేదా నకిలీ ఏజెంట అతని మీద ఎలాంటి కేసులు ఉన్నాయా మొదలగు సమాచారం ఈ నెంబర్ ద్వారా తెలులుకోవచ్చని అన్నారు.

# ఏఐటియూసి ద్వంద్వ వైఖరి




**సింగరేణి లో 4ఏళ్ళ గుర్తింపు కోసం ఆరాటం**
**ఐఎన్టియూసి తో కలిసి కుట్ర**
**గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వని యాజమాన్యం**
**సి ఐ టి యూ రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి**

గోదావరిఖని, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) : సింగరేణి లో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) ద్వంద్వ వైఖరి అవలంభి స్తోందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సి ఐ టి యూ) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఏఐటియూసి ప్రభుత్వం దగ్గర ఒకలా కార్మి కులతో మరొకలా రెండు నాల్కల ధోరణితో వ్యవహరి స్తోందని ఆక్షేపించారు.టి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాం తో పోల్చితే కాంగ్రెస్ హయాంలో రాజకీయ జోక్యం మరింత పెరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రూ.కోటి ప్రమాద భీమా కొత్తగా వచ్చిన ఒప్పందం కాదని 2022లో సి అండ్ ఎండి డైరెక్టర్ పా గా ఉన్న సమయం లో రూ.70లక్షల భీమా పై ఒప్పందం జరిగినట్లు రాజారెడ్డి గుర్తు చేశారు. ఈ విషయం పై అటు ప్రభుత్వం ఇటు ఏ ఐ టి యూ సి కొత్తగా చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నాయని ఎద్దేవా చేశారు. గుర్తింపు కాలపరిమితి 4ఏళ్ళ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తుంద న్నారు.రెండు నెలలు గడుస్తున్నప్పటికి సింగరేణి యాజమాన్యం గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వడం లేదని, ఈ విషయం లో గుర్తింపు కార్మిక సంఘం కూడా యాజమాన్యం పై ఒత్తిడి తీసుకరాక పోవడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఐ ఎన్ టి యు సి తో పాటు సింగరేణి యాజమాన్యంతో కలిసి ఏ ఐ టి యూ సి నాలుగేళ్లు గుర్తింపు కార్మిక సంఘం గా ఉండే విధంగా కుట్ర చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం గుర్తింపు కార్మిక సంఘం మారినప్పటికీ అవినీతి ఏమాత్రం తగ్గలేదని అడుగడుగునా మరింత పెరిగిపో యిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాటర్ల కేటాయింపు నుంచి మొదలు పెడితే మెడికల్ బోర్డు వరకు డబ్బులు లేనిదే ఏ పని జరగడం లేదని వాపోయారు. మెడికల్ బోర్డు విషయంలో ఒక్కొక్క కార్మికునికి ఐదు లక్షల నుంచి ఏడు లక్షల వరకు లంచం తీసుకుంటున్నప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిం చారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే మెడికల్ బోర్డు పై దృష్టి సారించి విజిలెన్స్ దర్యాప్తు చేయించాలని,లేనిప క్షంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడిని అని ఫీట్ చేసి డిపెండెంట్ కు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు సమీక్ష జరిపి సింగరేణి కార్మికుల ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరో పోరాటం చేపడుతామని రాజారెడ్డి హెచ్చరిం చారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు మెండే శ్రీనివాస్, ఆరేపల్లి రాజమౌళి, దాసరి సురేష్, విజయ్ కుమార్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**ఇంటర్ లో 18 మంది, ఒకేషనల్ లో 42 మంది గైరాజర్.**

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ) : ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇంటర్ పరీక్షల అధికారి నారాయణ తెలిపారు. మెట్ పల్లి పట్టణంలో ఇంటర్ విద్యార్థుల పరీక్షల కోసం నాలుగు సెంటర్లను ఏర్పాటు చేసామన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌక ర్యాలు కలగకుండా చర్యలు తీసుకొన్నామని తెలిపారు.మొత్తం నాలుగు పరీక్షకేంద్రాల్లో ఇంటర్ 646 మంది విద్యార్థులలో 18 మంది విద్యార్థులు గైరాజర్ కాగా ఒకేషనల్ లో 141 మంది విద్యార్థులకు 42 మంది విద్యార్థులు గైరాజర్ అయినట్లు అధికారులు తెలిపారు.

## శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



సిరిసిల్ల టౌన్: ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి) ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భాగ్య నగర్ రాజగోపాల్.జాతీయ సైన్స్ దినోత్సవ పురస్కరిం చుకొని సిరిసిల్ల పట్టణంలో శివ నగర్ కుసుమ రామయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సైన్స్ వారో త్సవాల సందర్భంగా డ్రాయింగ్ & క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భాగ్యనగర్ రాజగోపాల్ హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ. విద్యార్థులు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని సైన్స్ ను మాత్రమే నమ్మాలని,ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని కోరారు. మన దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా మార్చే గొప్ప అవకాశం నేటితరం విద్యార్థులదే అని అన్నారు. ప్రపంచ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో అందిపుచ్చుకో డంలో భారతదేశ మొదటి ఐదు దేశాల్లో ఉంది అని తెలియజేశారు. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని విద్యార్థులలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంచే గురితర బాధ్యత ఉపాధ్యా యుల పైన ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ మోతిలాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ మల్లార పు పురుషోత్తం సైన్స్ ఉపాధ్యాయులు పాకాల శంకర్ గౌడ్, సరిత, శ్రీహరి, రజిత, అజయ్ నారాయణ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువు అనే జ్ఞానంతో దేనినైనా సాధించవచ్చు

**తహసిల్దార్ జా హీద్ పాషా సూచన**

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 28 : విద్యార్థులు చదువులో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధనకు కష్టించి చదివి చదువు అనే జ్ఞానంతో దేనినైనా సాధించవచ్చని తహసిల్దార్ జహీద్ పాషా విద్యార్థులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల తారుపల్లి గ్రామజిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలనుజిల్లా కలెక్టర్ ఆదేశాలతో బుధవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు విద్యార్థుల హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారుపదో తరగతి విద్యార్థులపరీక్ష సమయం దగ్గర పడుతుండడంతో విద్యా ర్థులకు ప్రత్యేక తరగతులు ఉపాధ్యాయులు నిర్వహిస్తు న్నారాలేదా అనేదానిపై విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు విద్యా బోధన ఏ విధంగా చేస్తున్నారు మీకు అర్థమయ్యే రీతిలోవిద్యాబోధన చేస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారుపదో తర గతిలో అత్యధిక మార్కులు సాధించిన Par- ticularly పారితోషంఇవ్వనున్నట్లుఆయన పేర్కొన్నారువిద్యలో రాణించి తల్లిదండ్రులకు విద్య బోధన చేసిన గురువులకుమంచి పేరు సంపాదించాలని విద్యార్థులకు సూచించారు ఈయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ఉదయశ్రీ ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి సునీత ఉపాధ్యాయులు అబ్దుల్ కదిరి రమాదేవి శ్రీనివాస్ కరుణ రాజు విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు



# బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలి

**ఓటమి భయంతో బండికి మతి భ్రమించింది**
**పొన్నంను విమర్శించే నైతిక హక్కు బండి లేదు**
**కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు**



కరీంనగర్, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని, ఏదిపడితే అది మాట్లాడితేఅంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిపై చేసిన బండి సంజయ్ కుమార్ అనుచిత వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం కింద నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి బండి సంజయ్ ఒక్క రూపాయి నిధులు తీసుకురాలేకపోయారని విమర్శించారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ రావడంలో బండి సంజయ్ కృషి లేదని, దేశంలో బిజెపి ప్రభుత్వం లేని రాష్ట్రాల్లో కూడా స్మార్ట్ సిటీ పతకం వచ్చిందన్నారు. కరీంనగర్ రైల్వే బ్రిడ్జి విషయంలో బిజెపి, బిఆర్ఎస్ హైడ్రామా ఆడారన్నారు. 541 జనరల్ బాడీ మీటింగ్ లు జరిగితే ఒక్క సమావేశానికి బండి సంజయ్ హాజరు కాలేదన్నారు. బండి సంజయ్ కి ఓటమి భయంతో మతి భ్రమించినట్టుందన్నారు. శ్రీరాముడు మీ ఒక్కరికే కాదు, దేశ ప్రజలందరికీ దేవుడేనని స్పష్టం చేశారు. శ్రీరాముడి పుట్టుక గురించి గానీ, అక్షింతల గురించి గానీ మంత్రి పొన్నం ప్రభాకర్ అనని మాటలను అన్నట్టుగా చిత్రీకరించి, దేవుని చాటున దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఓటమి భయంతో, దుగ్ధతో అనని మాటలను అన్నట్టుగా చిత్రీకరించి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఇది కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు అత్యంత దురదృష్టకరం అన్నారు. శ్రీరాముడు తన తల్లినే కాకుండా పినతల్లులను కూడా ఎంతో గౌరవించేవారని, ఇంతకు బండి సంజయ్ నిజమైన శ్రీరాముని భక్తుడేనా ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం చూసి నిజమైన రామభక్తులు బండి సంజయ్ ని అసహ్యించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గనక అవకాశం ఇస్తే, బండి సంజయ్ ని మట్టి కరిపించి, కరీంనగర్ ను కోహినూర్ కరీంనగర్ గా చేయకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. పొన్నం ప్రభాకర్ పై మట్లాడే హక్కు బండి సంజయ్ కి ఏమాత్రం లేదన్నారు. పొన్నం ప్రభాకర్ బలహీనవర్గాల నుంచి ఎదిగొచ్చిన నాయకుడని కొనియాడారు. నిత్యం ఆ వర్గాల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం పరితపించే వ్యక్తి పొన్నం ప్రభాకర్ అనీ, బీసీల కులగణను కూడా స్వాగతించలేని వ్యక్తి బండి సంజయ్ అని విమర్శించారు. పొన్నం ప్రభాకర్ తెలంగాణ పోరాట యోధుడని, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర అమోఘం అన్నారు. తెలంగాణ కోసం సొంత పార్టీని సైతం ధిక్కరించాడన్నారు. పార్లమెంటులో తెలంగాణ వ్యతిరేకుల పెప్పర్ స్ప్రే దాడిని సైతం ఎదుర్కొన్నాడని, ఒక్కసారి కూడా ఇప్పటికీ జై తెలంగాణ అనని వ్యక్తి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎంపీ ల్యాడ్స్ నిధులు అందరి కన్నా తక్కువ ఖర్చుపెట్టిన ఘనత బండి సంజయ్ కే దక్కుతుందని, చేతిలో ఉన్న నిధులు కూడా సరిగా ఖర్చుపెట్టడానికి చేతగాని, మనసు రాని వ్యక్తి బండి సంజయ్ అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా బండి సంజయ్ కి ఇంకా బుద్ది రాలేదన్నారు. ఇష్టం వచ్చిన ప్రేలాపనలు చేస్తే స్టేట్ ప్రెసిడెంట్ పదవి కూడా బీజేపీ అధిష్టానం ఊడబీకేస్తారన్నారు. కళ్లముందు ఓటమి కనపడుతుండటంతో ఏమి చేయాలో తోచక, పవిత్రమైన తల్లిమీద రాజకీయాలు చేస్తూ మరింత దిగజారిపోతున్నాడని బండి సంజయ్ పై మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ప్రజలే తగిన బుద్ది చెబుతారన్నారు. ఐదేండ్లు ఏం పని చేయకుండా, ఏం అభివృద్ధి సాధించకుండా ప్రతీ ఎన్నికల ముందు దేవుడి పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ప్రజల మనోభావాలతో ఆడుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నాడు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్, నాయకులు అబ్దుల్ రెహమాన్, ముద్దం తిరుపతి గౌడ్, రామిడి రాజి రెడ్డి, తిరుపతి రెడ్డి, మహమ్మద్ అమెర్, జీడి. రమేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకి క్షీరాభిషేకం

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 28: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చిత్రపటాలకు బుధవారం పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల అమలు కోసం చిత్తశుద్ధి తో పని చేస్తుందని అన్నారు. 4 హామీలను అమలు పర్చిన సందర్భంగా నేడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనమాల రేవంత్ రెడ్డి గార్లకు క్షీరాభిషేకం చేయడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంతెన స్వామి, రైతు సెల్ అధ్యక్షులు నారా సత్తయ్య, పాలకుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మేర్గు అశోక్, కొత్తపల్లి అధ్యక్షులు అమ్ముల కుమారస్వామి, రామారావు పల్లి అధ్యక్షులు బాబు నాథ్, పుట్నూర్ అధ్యక్షులు తోట ప్రశాంత్, గుడిపల్లి అధ్యక్షులు కొప్పు ప్రసాద్, జయ్యారం అధ్యక్షులు తిరుపతి, కుక్కలగూడూరు అధ్యక్షులు మేడం బాబు, కొత్తపల్లి యూత్ అధ్యక్షులు కోటేష్, కుక్కల గూడూరు అధ్యక్షులు సందీప్,కాల్వ సంతోష్,సీనియర్ నాయకులు నారా శంకర్, మంచినీళ్ల తిరుపతి, తిప్పని చంద్రమౌళి, రాకేష్, మాచర్ల శ్రీనివాస్, అజయ్ కొత్తపల్లి, తిప్పని వెంకటేష్, కానుకయ్య, కాసార్ల కిరణ్, మునిగల్ల ప్రసాద్, వర్మని శ్రీనివాస్,కొండపల్కల భూమయ్య, కాల్వ చిన్న రాజయ్య, కాల్వ శంకర్, ఆడెపు భీమయ్య బత్తిని సాయి,,కర్రవుల అజయ్, రావుల సందీప్, రావుల రమేష్, దుర్గం కుమార్, మంచినీళ్ల సాయి, బండారి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంటెక్ స్ట్రక్చరల్ ఇంజనీర్ చిలుక సాత్విక్ కు గోల్డ్ మెడల్



మల్యాల, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి) : మల్యాల మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు చిలుక ప్రభాకర్ చిన్న కుమారుడు చిలుక సాత్విక్బుధవారం రాష్ట్ర గవర్నర్, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఛాన్స్ లర్ తమిళ సై సౌందర రాజన్ ద్వారా గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఎంటెక్ స్ట్రక్చరల్ ఇంజనీర్ ఐన చిలుక సాత్విక్ హైదరాబాద్ లో రవీంద్ర భారతిలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ 16వ స్నాతకోత్సవం సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ చదివిన సాత్విక్ వాస్తు శాస్త్రం ఆర్కిటెక్చర్ పీజీ లో యూనివర్సిటీ గోల్డ్ మెడల్ కు ఎంపికయ్యారు. ఈ మేరకుసాత్విక్ కు యూనివర్సిటీ ఛాన్స్ లర్ రాష్ట్ర గవర్నర్ అయిన తమిళసై సౌందర రాజన్ తో పాటు వైస్ ఛాన్స్ లర్ తంగెడ కిషన్ రావు చేతుల మీదుగా స్వర్ణ పతకం తో పాటు ప్రశంస పత్రం, పీజీ పట్టాను అందుకున్నారు. ఇదిలా ఉండగా చిలుక సాత్విక్ గత 2022లో కూడా కూకట్ పల్లి జేఎన్టీయూలో జరిగిన కార్యక్రమంలో 10వ స్నాతకోత్సవంలో సివిల్ ఇంజనీరింగ్ లో జేఎన్టీయూ యూనివర్సిటీ గోల్డ్ మెడల్ ను కూడా రాష్ట్ర గవర్నర్ తమిళ్ ద్వారా అందుకోవడం విశేషం. రెండేళ్లలో రెండుసార్లు గవర్నర్ చేత గోల్డ్ మెడల్ పొందడంతో పాటు ఇటీవల ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ వారు నిర్వహించిన ఇంజనీరింగ్ అవార్డ్స్ కార్యక్రమంలో సాత్విక్ ఉత్తమ ఇంజనీర్ 2023కు అవార్డు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## పెద్దపల్లి ఏసీపీ ఆఫీస్, సర్కిల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ లకు సిపి ఆకస్మిక తనిఖీ

**నేర, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ కోసం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ గరుడ**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 28: పెద్దపల్లి ఏసీపీ ఆఫీస్, సర్కిల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., బుధవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్, కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించి రికార్డులను, సిసి కెమెరాల పనితీరు ను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు పై, జిల్లా కేంద్రంతో పాటు గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూకోట్స్ టీమ్‌లు 24 గంటలపాటు పని చేస్తాయన్నారు. పెట్రోలింగ్ ముమ్మరం నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ గరుడఅసాంఘీక శక్తుల నిర్మూలనకు పెద్దపల్లిలో ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలు పెడతామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలియజేశారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంతోపాటు శివారు ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఉండేదుకు ఆపరేషన్ గరుడ పేరిట డ్రోన్లతో పెట్రోలింగ్ నిర్వహించి ప్రత్యేక నిఘా ప్రారంభిస్తామన్నారు. పెద్దపల్లిలో విజయవంతమైతే కమిషనరేట్ వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి రమేష్, సీఐ కృష్ణ, ఎస్ఐ లు లక్ష్మణ్‌రావు, మల్లేష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



## హోం గార్డ్ రవీందర్ కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

సిరిసిల్ల టౌన్: ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 33 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రవీందర్ ను బుదవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అని శుభాకాంక్షలు తెలియజేస్తు వెల్ఫ్ ఫెర్ ఫండ్ నుండి ఆర్థిక సహాయంగా 10,000-/రూపాయల చెక్ అందచేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సేవను మరువమని, పదవీ విరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ముడ్ డిఎస్పీ గంగాధర్,ఆర్.ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ పాల్గొన్నారు..

## నిరుపయోగంగా మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్

**10 లక్షల ప్రజాధనం వృధా...?**
**నిర్మించి ఆరేండ్లు గడిచిన కనెక్షన్ ఇవ్వని అధికారులు...**



కోనరావుపేట ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి, గొల్లపల్లి గ్రామంలో సుమారు పది లక్షల వ్యయంతో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును గత ఆరు సంవత్సరాల క్రితమే నిర్మించారు. కానీ అధికారుల నిర్లక్ష్యంతో ఆ ట్యాంకుకు ఇప్పటివరకు కనెక్షన్ ఇవ్వకపోవడంతో అది నిరుపయోగంగా మారింది. దీనితో 10 లక్షల ప్రజాధనం వృధా అయిందని గ్రామస్తులు అనుకుంటున్నారు. వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున నిర్మించి నిరుపయోగంగా మారిన వాటర్ ట్యాంకు కు కనెక్షన్ ఇచ్చి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన కేటీఆర్

గంభీరావుపేట ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి): మండలంలో కేటీఆర్ పలు గ్రామాల్లో పర్యటనమండలంలోని గజసింగరం లో ఏఎంసి మాజీ చైర్పర్సన్ సుతారి సంపూర్ణ కూతురు గాయత్రి వధూవరులను ఆశీర్వదించారు. జగదాంబ తండాలో ఎంపీటీసీ సభ్యులు మూడవత్ కవిత గృహప్రవేశ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. మల్లు పల్లి మాజీ సర్పంచ్ గడ్డి ఎల్లవ్వ భర్త ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. వారి వెంట జిల్లా మండల స్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## ఘనంగా సూర్యోదయ హై స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి పట్టణంలో సూర్యోదయ హై స్కూల్ లో బుధవారం నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ప్రకారం చేసిన పరికరాలను పలువురు పరిశీలించారు.ఇందులో భాగంగా విద్యార్థులు వారి నైపుణ్యంతో తయారు చేసిన పలు పరికరాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో హై స్కూల్ డైరెక్టర్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, కరస్పాండెంట్ దొంతుల రాజకుమార్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, లతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ బహిష్కరణ పై కేసు నమోదు చేసిన పోలీసులు

మెట్ పల్లి,ప్రతినిధి ఫిబ్రవరి 28 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి పట్టణంలో మోచి సంఘం రెండు వర్గాలుగా విడిపోయి ఒక వర్గానికి చెందిన మోచి సంఘ కుల పెద్దమనుషులు మరో వర్గానికి చెందిన కుల సభ్యులను సాముహిక సంఘ బహిష్కరణ చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. ఉమ్మడిగా ఉన్న ఆస్తులను కులానికి చెందిన కొందరు ఆస్తులన్ని తమవేనని ప్రచారం చేస్తూ మరో వర్గాన్ని సంఘం నుండి బహిస్కరించినట్లు ప్రచారం చేస్తూ సంఘం ఆస్తుల్లో బాగస్వామ్యం లేదంటున్నారని సంఘానికి చెందిన కావల్ల పెంటయ్య తండ్రి, లింగయ్య, పిర్యాదు మేరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ చిరంజివి తెలిపారు.

## మధ్యవర్తితనం చేస్తూ డబ్బులు వసూలు చేసిన వ్యక్తి అరెస్ట్ రిమాండ్ కి తరలింపు

**పంచాయితీలు చేస్తా అంటూ డబ్బులు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. సిరిసిల్ల డిఎస్పీ భీంశర్మ.**



సిరిసిల్ల టౌన్: ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం సేవలలతండా గ్రామానికి చెందిన లకావత్ శ్రీరామ్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక ను వేధించిన విషయంలో ముస్తాబద్ పోలీస్ స్టేషన్లో 2019 వ సం. ఫోక్సో యాక్ట్ కేసు నమోదు కాగా అట్టి కేసు కోర్టు లో పెండింగ్ ఉన్నందున , లకావత్ చిన్న మున్నా @ మున్యా నాయక్ అనే వ్యక్తి అట్టి కేసు రాజీపడేలా మాట్లాడి పంచాయితీ చేస్తాను అని చెప్పి అందుకు గాను లకావత్ శ్రీరామ్ ను 1,80,000/- రూపాయలు డబ్బులు ఇవ్వాలని , డబ్బులు ఇస్తే కేసు రాజీ చేస్తాను అని డిమాండ్ చేయగా , అతని డిమాండ్ మేరకు 1,80,000/- రూపాయలు లకావత్ శ్రీరామ్ లకావత్ చిన్న మున్నా @ మున్యా నాయక్ తండ్రి. రెడ్డి నాయక్ గ్రామం. సేవలల తండా అనే వ్యక్తికి ఇవ్వగా, ఆ తరవాత డబ్బులు తీసుకొని పంచాయతీ చేయలేదని లకావత్ శ్రీరామ్ లకావత్ చిన్న మున్నా పై పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి చిన్న మున్నా ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల డీఎస్పీ తెలిపినారు.

# నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు

**పరీక్షలలో మాల్ ప్రాక్టీస్కు పాల్పడితే ఉపేక్షించేది లేదు**

**రాబోయే ఎన్నికలలో ప్రజలు**

**శాంతియుతంగా వ్యవహరించి**

**తమ ఓటు హక్కు ను స్వేచ్ఛగా వినియోగించుకోవాలి**

**రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు, ఐపిఎస్**





సుల్తానాబాద్ ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ వచ్చిన సిపికి సీఐ జగదీష్ పూల గుచ్చని అందించి ఆహ్వాన పలికారు అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు రికార్డు రూమ్ పోలీస్ కంట్రోల్ రూమ్ లతో పాటు రికార్డ్ రూములను పరిశీలించారు అనంతరం సిబ్బంది తో సీపీ మాట్లాడారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. రామగుండం పోలీస్ కమిషనర్ గా చార్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారిగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ విసిట్ చేయడం జరిగిందన్నారు. సుల్తానాబాద్ పోలీస్ నేరాలు అదుపు చేసేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని సుల్తానాబాద్ మండలానికి చెందిన రామారావు దాదాపు 60 చోరీ కేసులలో ఉన్నారని ఆదిలాబాద్ నుండి మొదలుకొని హైదరాబాద్ వరకు అనేక నేరాలకు పాల్పడ్డాడని నేరాలు చేయడం జైలుకు వెళ్లి రావడం తిరిగి నేరాలు చేయడం ఇదే పనిగా వ్యవహరిస్తున్నాడని ఇకముందు నేరాలకు పాల్పడకుండా రామారావుకు ప్రత్యేక చికిత్సను నిర్వహించి మార్చే ప్రయత్నం చేపడుతామని పేర్కొన్నారు అలాగే నేరాలు తగ్గించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని, పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రశ్నపత్రాలు తీసుకు వెళ్ళడం ఎగ్జామ్ పూర్తయిన తర్వాత మరియు జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చే వరకు పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని ఈ బందోబస్త్ పరీక్షలు పూర్తి వరకు ఉంటుందని, విద్యార్థులు కూడా పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు ఎవరు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా సహజంగా పరీక్షలకు హాజరై రాయాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి సెల్ ఫోన్ ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం లేదన్నారు. రాబోయే ఎన్నికలలో కూడా ఎన్నికలలో ప్రజలు ఎవరు గొడవలకు తావు లేకుండా స్వచ్ఛందంగా తమ నచ్చిన విధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సి పి మడత రమేష్ సిఐ కర్ర జగదీష్ ఎస్ఐ వినీత పోలీస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు

## రాళ్ల దాడిని ఖండిస్తూ బండి చిత్రపటానికి పాలాభిషేకం



సిరిసిల్ల టౌన్: ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి) : నిన్నటి రోజున కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ప్రజాహితయాత్ర కొనసాగించుతున్నా సందర్భంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని రాముల పల్లె గ్రామం లో ప్రజాహితయాత్ర కొనసాగుతుండగా హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి అనుచరులు బండి సంజయ్ కుమార్ పై రాళ్ల దాడి చేశారు. బండి సంజయ్ కుమార్ ఆరు గ్యారెంటీలు అమలు కోసం ప్రశ్నించినందుకు గాను అదే విధంగా మంత్రి పోన్నం ను వ్యక్తిగతంగా విమర్శించలేదు అసలు రాముడు అయోధ్యలోనే పుట్టాడా రుజువు ఏంటి అని ప్రశ్నించిన వారిని మీరు మీ అమ్మలకే పుట్టినట్టు ఋజువు ఏంటి అని ప్రశ్నించారు. అని సంజయ్ అన్న మాట్లాడింది. మొత్తం విని ప్రశ్నించురి అసలు రాముడే లేడని 22 మంది లాయర్లను పెట్టిన కాంగ్రెస్ పార్టీ హిందుత్వం గురించి మాట్లాడటం పవిత్రమైన అక్షింతల్ని రేషన్ బియ్యం అని ప్రశ్నించినందుకు బండి సంజయ్ పై పొన్నం ప్రభాకర్ వారి అంచుల అనుచరులతో దాడి చేశారు. అదేవిధంగా బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేసిన వారు వెంటనే సమానం క్షమాపణ చెప్పాలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి లేదంటే మంత్రి ఇల్లు పై దాడి చేస్తామని. తంగళ్ళపల్లి మండల బిజెపి నాయకులు హెచ్చరిస్తున్నాము. అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేసినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ చిత్రపటానికి బుదవారం పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాళీ చరణ్, జనరల్ సెక్రెటరీ అమర కొండ రాజు, జూకంటి అఖిల్, జంగం కిషన్ కార్యకర్తలు పాల్గొన్నారు

## చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య



కొడిమ్యాల , ఫిబ్రవ రి 28,(ప్రజాజ్యోతి):చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొడిమ్యాల మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామానికి చెందిన బోలుమల్ల దేవయ్య (61)కొద్దీ రోజులుగా అనారోగ్యం,ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నాడని,ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది బుధవారం రోజున నమిలికొండ(v)లోని వెటర్నరీ సెంటర్ లో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని,మృతుడి కుమారుడు బోలుమల్ల సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబానికి వొడితల ప్రణవ్ పరామర్శ



హుజూరాబాద్/ ప్రజా జ్యోతి :హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన జర్నలిస్టు వేల్పుల సునిల్కుమార్ తల్లి లక్ష్మి మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బుధవారం రాత్రి సునిల్ కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మి చిత్రపటం ముందు పూలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. సునిల్ కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పి సానుభూతిని తెలిపారు. కాగా పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు సునిల్ కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. వొడితల ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు పోలంపల్లి శ్రీనివాస్ డ్డి, పత్తి కృష్ణారెడ్డి, సమ్మెట సంపత్, తిప్పారపు సంపత్, కొలుగూరి కిరణ్ తదితరులు ఉన్నారు.

## పార్టీలకు ఆతీతంగా దళిత నాయకులంతా ఏకం కావాలి

- **దళిత బంధు రెండవ విడత నిధులు రాక ఇబ్బందులు**
- **కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి**
- **దళిత బంధు సాధన కమిటీ**

జమ్మికుంట, ఫిబ్రవరి28( ప్రజా జ్యోతి): దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే మంజూరు చేయుటకు అన్ని పార్టీల దళిత నాయకులు ఏకం కావాలని దళిత బంధు సాధన కమిటీ నాయకులు అన్నారు.. బుధవారం జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ దళిత బంధు లబ్ధిదారులైన తాము రెండో విడత దళిత బంధు సాధనకై ప్రజావాణిలో కలెక్టర్ కు దరఖాస్తు చేసుకునేందుకు వెళ్లగా అక్కడికి కొందరు రాజకీయ నాయకులు తప్పుడు సమాచారం ఇచ్చి తమను అక్రమంగా అరెస్టు చేసి కనీసం మహిళను వృద్ధులను చూడకుండా సి టి ఎస్ కు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని కానీ స్థానిక ఎమ్మెల్యే మద్దతు ఉందని దుష్ప్రచారం చేస్తున్నారని, ఖబడ్దార్ దుష్ప్రచారం చేసే నాయకులారా మీ వైఖరి మార్చుకోకుంటే మీ ఇళ్లను ముట్టడిస్తాం అన్నారు. దళిత బంధు రెండవ విడత నిధులు మంజూరు చేయకుంటే వచ్చే లోకసభ ఎన్నికల్లో ఓట్లు కోసం వచ్చే ఏ నాయకున్నాయిన గ్రామాల పొలిమేర దాటి తమ గ్రామాల్లోకి తిరగనివ్వమని హెచ్చరించారు. వివిధ రాజకీయ పార్టీలో ఉన్న దళిత నాయకులు పార్టీ జెండాలు పక్కనపెట్టి తమ దళిత జాతి పక్షాన నిలబడాలని కోరారు...ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్, మంద రాజేష్, కోలుగూరి నరేష్, రామంచ రాకేష్, అకినపల్లి ఆకాష్, దసరాపు నాగరాజు, కోర్రి సతీష్, రక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

